

## ధనుస్సు

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

**ఆదాయం: 11 వ్యయం: 5**

**రాజపూజ్యం: 7 అవమానం: 5**

**చైత్రం:** శ్రద్ధతో పనులు చేస్తే విజయం వరిస్తుంది. ఆదాయం స్థిరంగా ఉంటుంది. ఊహించని ఖర్చులు ఉంటాయి. పరిచయాలతో పనులు నెరవేరుతాయి. గృహ నిర్మాణాది కార్యక్రమాలు చేపడతారు.

**వైశాఖం:** పనులు పూర్తి చేయడంలో సంయమనం, నైపుణ్యం అవసరం. కొన్ని ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి. వివాహాది శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఆరోగ్యం స్థిరంగా ఉంటుంది.

**జ్యేష్ఠం:** నిర్ణీత సమయంలో పనులు పూర్తవుతాయి. వ్యాపారం సాఫీగా కొనసాగుతుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొత్త పరిచయాలతో ఇబ్బందులు రావచ్చు. సంపాదన స్థిరంగా ఉంటుంది.

**ఆషాఢం:** బంధుమిత్రుల రాకతో ఇల్లు సందడిగా ఉంటుంది. సమాజంలో గుర్తింపు లభిస్తుంది. అన్ని పనులు దగ్గర ఉండి పూర్తి చేసుకోవడం మంచిది. ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నవారికి అనుకూలం.

**శ్రావణం:** సమాజంలో గుర్తింపు లభిస్తుంది. అయితే వివాదాల జోలికి వెళ్లకండి. ఆరోగ్యం స్థిరంగా ఉంటుంది. కష్టానికి తగిన ప్రతిఫలం ఉంటుంది. విద్యార్థులు శ్రమించాల్సిన సమయం.

**భాద్రపదం:** ఉద్యోగులు అధికారులతో స్నేహాన్ని పెంపొందించుకుంటారు. కుటుంబ పెద్దల సహకారం లభిస్తుంది. ఇంట్లోకి కొత్త వస్తువులు కొనుగోలు చేస్తారు. రోజువారీ వ్యాపారం లాభదాయకంగా కొనసాగుతుంది. ఉత్సాహంతో పనులుచేస్తారు.

**ఆశ్వీయుజం:** ఈ నెలలో గ్రహస్థితి మిశ్రమంగా ఉంది. భూ తగాదాలు ముందుకు వస్తాయి. మనశ్శాంతి కొరవడుతుంది. వ్యాపార విస్తరణ వాయిదా పడుతుంది. ఖర్చుల నియంత్రణ అవసరం.

**కార్తీకం:** కుటుంబంతో సంతోషంగా కాలం గడుపుతారు. వృత్తి, వ్యాపారాలు అనుకూలిస్తాయి. మనస్ఫూర్తితో వ్యవహరిస్తారు. ధైర్యంతో ముందుకు వెళతారు. రావలసిన డబ్బు సమయానికి అందకపోవడంతో సర్దుబాట్లు అవసరం ఏర్పడవచ్చు. తీర్థయాత్రలు చేస్తారు.

**మార్గశిరం:** వ్యాపారం లాభసాటిగా కొనసాగుతుంది. నూతన ఒప్పందాలు అనుకూలిస్తాయి. విద్యార్థులు శ్రమించ వలసిన సమయం. నిరుద్యోగులకు ఉద్యోగ యోగం. శ్రమ ఎక్కువ అవుతుంది. ఖర్చుల నియంత్రణ అవసరం. అధికారుల ఆదరణ ఉంటుంది. శుభకార్యాలకు హాజరవుతారు.

**పుష్యం:** రావలసిన డబ్బు చేతికి అందుతుంది. కొన్ని పనులు వాయిదా పడతాయి. ఇంటా, బయటా సంతృప్తికరమైన వాతావరణం ఉంటుంది. సంఘంలో మంచి గుర్తింపు లభిస్తుంది. ప్రారంభించిన పనులను సకాలంలో పూర్తిచేస్తారు

**మాఘం:** పనులు ప్రారంభించడంలో జాప్యం జరుగుతుంది. చివరికి విజయవంతంగా పూర్తిచేస్తారు. అనవసరమైన ఆలోచనలకు ప్రాధాన్యం ఇవ్వకుండా కర్తవ్యాన్ని నిర్వర్తించండి. ఆత్మీయులతో వివాదాలు తలెత్తవచ్చు. ఆర్థిక పరిస్థితి స్థిరంగా ఉంటుంది.

**ఫాల్గుణం:** ఆదాయం స్థిరంగా ఉంటుంది. ఖర్చులు పెరగవచ్చు. సంయమనంతో ఉండటం మంచిది. వ్యాపారులకు అనుకూల సమయం. భాగస్వాములతో సత్సంబంధాలు ఉంటాయి. అన్నీ చర్చించి, నిర్ణయాలు తీసుకుంటారు. కుటుంబ పెద్దల సహకారం లభిస్తుంది.

** ఈ రాశివారికి గురువు ఐదింట (ఏప్రిల్ 31 వరకు), సంవత్సరం పూర్తయ్యే దాకా ఆరింట ఉంటాడు. తృతీయంలో శని, చతుర్థంలో రాహువు, రాజ్యంలో కేతువు సంచరిస్తారు. శని, కేతువు పూర్తి అనుకూల ఫలితాలు ఇస్తారు. గురువు, రాహువు మిశ్రమంగా ఉన్నారు. శివుడు, దుర్గాదేవి ఆరాధనతో శుభఫలితాలు పొందుతారు.*



## మకరం

ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

**ఆదాయం: 14 వ్యయం: 14**

**రాజపూజ్యం: 3 అవమానం: 1**

**చైత్రం:** ఆదాయం పెరుగుతుంది. నెల చివర్లో బంధువులతోఅభిప్రాయ భేదాలు తలెత్తవచ్చు. ప్రారంభించిన పనులలో ఆటంకాలు ఉంటాయి. ఉద్యోగులకు అధికారుల నుండి ఒత్తిడి ఉంటుంది. సహోద్యోగుల సహకారం లభిస్తుంది. ప్రణాళికతో పనిచేయండి.

**వైశాఖం:** వివాదాలలోకి వెళ్లకుండా పనులపై మనసు నిలపడం మంచిది. మానసిక సంఘర్షణకు గురవుతారు. ఉద్యోగం సంతృప్తికరంగా కొనసాగుతుంది. ప్రారంభించిన పనులు అవాంతరాలతో పూర్తవుతాయి.

**జ్యేష్ఠం:** రాబడి అస్థిరంగా ఉన్నప్పటికీ, ఏదో రకంగా డబ్బు సమకూరుతుంది. సహోద్యోగులు, అధికారులతో స్నేహంగా ఉంటారు. కొత్త పరిచయాలతో ఇబ్బందులు ఏర్పడతాయి. విద్యార్థులకు శ్రమ పెరుగుతుంది.

**ఆషాఢం:** ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొత్త ఉద్యోగంలో చేరతారు. కుటుంబంతో సంతోషంగా గడుపుతారు. అనవసరమైన ప్రయాణాల వల్ల అలసట, వృథా ఖర్చులు ఉండవచ్చు. కళాకారులకు కొత్త అవకాశాలు వస్తాయి.

**శ్రావణం:** ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటారు. బంధుమిత్రులతో పనులు నెరవేరుతాయి. శుభకార్యాలకు హాజరవుతారు. వృత్తిలో పనిభారం పెరిగిననూ, ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. సంయమనంతో ఆలోచించండి.

**భాద్రపదం:** వివాదాలకు దూరంగా ఉండటం మంచిది. పిల్లల చదువు కోసం మంచి నిర్ణయాలను తీసుకుంటారు. విదేశీ ప్రయాణాల విషయంలో ఆర్థిక ఇబ్బందులు రావచ్చు. ప్రణాళికతో ముందుకు వెళ్తే అధిగమిస్తారు. కుటుంబంతో సంతోషంగా ఉంటారు.

**ఆశ్వీయుజం:** సంయమనంతో ఉండటం అవసరం. కుటుంబ పెద్దల సహకారం లభిస్తుంది. విద్యార్థులకు అనుకూల సమయం. పై చదువుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. ముఖ్యమైన పనులలో జాప్యం జరగవచ్చు.

**కార్తీకం:** ప్రణాళికతో పనులను చేస్తారు. స్వశక్తితో విజయం సాధిస్తారు. వ్యాపారం లాభసాటిగా కొనసాగుతుంది. వాహనాలు, భూములు, ఆస్తుల విషయంలో అప్రమత్తత అవసరం. గతంలో పెట్టిన పెట్టుబడుల మూలంగా ఆదాయం రావచ్చు.

**మార్గశిరం:** తలపెట్టిన పనులు సకాలంలో పూర్తవుతాయి. ఉద్యోగులకు పనిభారం పెరుగుతుంది. నిర్మాణ కార్యక్రమాలపై మనసు నిలుపుతారు. ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నవారికి అనుకూల సమయం. మంచి సంస్థల్లో ఉద్యోగం లభిస్తుంది.

**పుష్యం:** అనుకున్న పనులు సంతృప్తిగా పూర్తవుతాయి. ఉద్యోగులకు పరపతి పెరుగుతుంది. సంఘంలో గుర్తింపు లభిస్తుంది. పిల్లల విషయంలో మంచి నిర్ణయాలు తీసుకుంటారు. ఆదాయం స్థిరంగా ఉంటుంది. ఆత్మీయుల రాకతో ఇంటిలో పండుగ వాతావరణం నెలకొంటుంది.

**మాఘం:** ఊహించని ఖర్చులు ముందుకు రావచ్చు. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. వ్యాపారం లాభసాటిగా కొనసాగుతుంది. విద్యార్థులు శ్రద్ధ కనబరిస్తే మంచి ఫలితాలను పొందుతారు. పై చదువులకు అనుకూలం. ఉత్సాహంతో ఉంటారు.

**ఫాల్గుణం:** ప్రారంభించిన పనులలో ఆటంకాలు, శ్రమాధికం అయినప్పటికీ సకాలంలో పూర్తవుతాయి. మనశ్శాంతి కోసం తీర్థయాత్రలు, విహారయాత్రలు చేపడతారు. ఇంట్లోకి కావలసిన వస్తువులు కొంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు హాజరవుతారు. శుభకార్యాలు చేస్తారు.

* ఈ రాశివారికి గురువు చతుర్థంలో (ఏప్రిల్ 31 వరకు), సంవత్సరం పూర్తయ్యే దాకా ఐదింట ఉంటాడు. ద్వితీయంలో శని, తృతీయంలో రాహువు, భాగ్యంలో కేతువు సంచరిస్తారు. శని మినహా మిగిలిన గ్రహాలు అనుకూలంగా ఉన్నాయి. ఏల్నాటి శని ప్రభావం కూడా తీరిపోతున్నది. ఏదైనా మేలు తప్పకుండా కలుగుతుంది. శివారాధన శుభప్రదం.